రాగం: భైరవి

తాళం: ఖండచాపు

అలమేలుమంగ నీవభినవరూపము

జలజాక్షుకన్నులకు చవులిచ్చేవమ్మ

1. గరుడాచలాధీశు ఘనవక్షమున నుండి

పరమానంద సంభరితవై

నెరతనములు చూపి నిరంతరము నాథుని

హరుషించగ జేసితిగదమ్మా

2. రట్టడి శ్రీవేంకటరాయనికి నీవు

పట్టపురాణివై పరగుచు

వట్టిమాకులిగిరించు వలపుమాటల విభు

జట్టిగొని వురమున సతమైతివమ్మా